క్లుప్తంగా

20న సార్వత్రిక సమ్మె



నూజివీడు: పోరాడి సాధించుకున్న హక్కుల రక్షణ కోసం మే 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని అమర్ భవన్‌లో మంగళవారం ఏఐటీయూసీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలు, పోరాడి సాధించుకున్న హక్కులు క్రౌడుటే ఆవిరవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త చట్టాలు, నూతన సంక్షేమ పథకాలు సాధించుకోవడమేమో గాని ఉన్న హక్కులు, సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అక్కినేని రాజా, ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, ఏఐటీయూసీ ముఠా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, కొరుపెల్లి కృష్ణ, సహాయ కార్యదర్శి కోలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ముసునూరు: సారా విక్రయిస్తున్నారనే సమాచారంతో మెరుపుదాడి చేసి, మహిళను అరెస్ట్ చేశామని జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సింగ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ పీఎస్‌డీ భోగేశ్వరరావు ఆధ్వర్యంలో చింతలవల్లి శివారు గోగులంపాడులో పామర్తి రాధ ఇంటి వద్ద సోదా చేసి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆమెకు సారాను సరఫరా చేస్తున్న నూజివీడు మండలం సుంకొల్లుకు చెందిన కొనకళ్ల కోటేశ్వరరావుపై కేసు నమోదు చేశామని చెప్పారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ



మైలవరం కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు



మొక్కలు నాటుతున్న అంగన్‌వాడీ సిబ్బంది

మైలవరం: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు అన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవంపై అవగాహనా సదస్సు మంగళవారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి 200 మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని వివరించారు. ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధరిత్రీ దినోత్సవం

తిరువూరు: ప్రపంచ ధరిత్రీ దినోత్సవం గంపలగూడెం మండలం పెనుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భూతాపాన్ని అరికట్టడానికి, పర్యావరణ పరిరక్షణకు ఇంటింటా మొక్కలు నాటాలని సాయిబాబా సేవా కమిటీ నిర్వాహకులు వి. నారాయణరావు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో పలు మొక్కలను నాటారు. అంగన్‌వాడీ సిబ్బంది లింగమ్మ, రామానుజమ్మ, సాయిబాబా సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో అంగన్‌వాడీల నిరసన



ఇబ్రహీంపట్నంలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

ఇబ్రహీంపట్నం: మండుతున్న ఎండల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ డిమాండ్ చేసింది. ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో వేసవి సెలవులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. మహేష్ మాట్లాడుతూ గతంలో సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలో ఉన్న వారందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివిధ సెక్టార్ల లీడర్లు బుల్లెమ్మ, నిర్మల, రబ్బానీ, ముంతాజ్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని ముగ్గురికి గాయాలు



గాయపడిన వ్యక్తిని వైద్యశాలకు తరలిస్తున్న స్థానికులు

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం): ఆగి ఉన్న టిప్పర్ లారీని బైక్ ఢీకొని ముగ్గురు యువకులు గాయపడ్డారు. మండలంలోని తుమ్మలపాలెం వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ఈ ఘటన జరిగింది. ఎస్ఐ విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లికి చెందిన షేక్ మున్వర్ బాష తన స్నేహితులు రత్నకిశోర్, చిట్లూరి వెంకటేశ్వరరావుతో కలిసి బైక్‌పై వ్యక్తిగత పనులపై విజయవాడ బయలుదేరారు. తుమ్మలపాలెం వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనుక వైపు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రత్నకిశోర్, షేక్ మున్వర్ బాషకు చేతులు, కాళ్లు, ముఖానికి గాయాలయ్యాయి. వెంకటేశ్వరరావు కుడి కాలు విరిగింది. ఎడమ కాలు, చేతులకు గాయాలయ్యాయి. బాధితులను 108 వాహనంలో జూపూడిలోని ప్రైవేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్

నూజివీడు: గోదావరి ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని త్రివిధ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. గణితం, తెలుగు, హిందీ, రామాయణంలలో నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పలు ర్యాంకులు సాధించారన్నారు. ఏడో తరగతికి చెందిన బి.పూర్వి, డి.సుమతి, ఎన్.శరణ్య, కె.దివిజ, ఎం.దీక్షిత, ఎం.శివలాస్య ప్రియ, కె.జాహ్నవి, పి.యషిత, కె.జనితలక్ష్మి, ఎం.జ్ఞాన అక్షయ, పి.భువన సాయి, పరంజ్యోతి, కె.కేత్నసాయిశ్రీ, జి.దీక్షిత, ఎస్.ధనుష్, సీహెచ్ నాగవిజయలు అత్యుత్తమ ప్రతిభతో ర్యాంకులు సాధించారని వివరించారు. వీరిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు ఐరన్ మాత్రల పంపిణీ



నూజివీడు: స్థానిక ట్రిపుల్ ఐటీలో విద్యార్థినులకు మంగళవారం ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. క్యాంపస్‌లోని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ మాత్రలను హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న విద్యార్థినులకు డైరెక్టర్ ఆచార్య సంధ్ర అమరేంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతారని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ బి.లక్ష్మణరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు



తిరువూరులో బాలింతలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తిరువూరు: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న ప్రారంభమైన పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు మంగళవారం ముగిశాయి. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరిస్తూ పక్షోత్సవాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజు తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పౌష్టికాహార ప్రదర్శన జరిగాయి.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

నూజివీడు: నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లోని దివ్యాంగులకు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత ఉపకరణాలను అందజేశారు. నూజివీడు మండలానికి సంబంధించి 26 మందికి, ముసునూరు మండలానికి చెందిన 13 మందికి, చాట్రాయి మండలానికి చెందిన 10 మంది దివ్యాంగులకు ఉపకరణాలను మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. వినికిడి యంత్రాలు, వీల్‌చైర్స్, ట్రై సైకిళ్లు, చంకకర్రలు అవసరమైన వారికి అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎస్.జమలయ్య, కౌన్సిలర్లు కందుల సత్యనారాయణ, చెరుకూరి దుర్గాప్రసాద్, కొమ్మన విజయ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కళావేదిక ప్రారంభం




ముసునూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన కళావేదికను హెచ్‌ఎం ఎం.శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్టేజ్ నిర్మాణానికి సహకారం అందించిన రిటైర్డ్ ఇంగ్లిస్ ఉపాధ్యాయుడు కేవీ నారాయణ, దుర్గారాణి దంపతులను అభినందించారు. సుమారు రూ.2 లక్షలు స్టేజ్ నిర్మాణానికి వితరణ చేశారని కొనియాడారు.

మీర్జాపురం హైస్కూల్ తనిఖీ

నూజివీడు: మండలంలోని మీర్జాపురం జెడ్పీ హైస్కూల్‌ను డీవైఈఓ ఎం.సేవియా మంగళవారం తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఇటీవల ముగిసిన సంవత్సరాంతపు పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేశారా? లేదా? అనే అంశాన్ని పరిశీలించి ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులందరిని పై తరగతులకు ప్రమోట్ చేస్తూ తయారు చేసిన జాబితాను పరిశీలించారు. హెచ్‌ఎం డీవీఎల్ పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలపై ప్రచారం



నూజివీడు: మండలంలోని దేవరగుంట జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం జంగంగూడెం, దేవరగుంట, మడిచర్ల తండాల్లో ఇంటింటికీ తిరిగి పిల్లలను ప్రభుత్వ హైస్కూల్‌లో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులతో పాటు డీవైఈఓ ఎం.సేవియా కూడా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ ధ్రువీకరణ పత్రాలు అందజేత

మైలవరం: విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని కె. కనకదుర్గ అన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ధ్రువీకరణ పత్రాలను మంగళవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు ఎం. చెన్నారావు, సీహెచ్ ఆషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురాతన ఆలయం.. పునఃప్రతిష్ఠా మహోత్సవం

నేడు దాసాంజనేయ ఆలయ పునఃప్రతిష్ఠ



ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీ దాసాంజనేయస్వామి వారి విగ్రహం



నూతనంగా నిర్మించిన శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం

మైలవరం: మైలవరం మండలం గణపవరం గ్రామంలోని అత్యంత పురాతనమైన దాసాంజనేయస్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం బుధవారం ఉదయం 8.01 గంటలకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈనెల 18 నుంచి ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 18న కుంభాభిషేకంతో బ్రహ్మశ్రీ ఎల్. పాండురంగశాస్త్రి బ్రహ్మత్వంలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గురువారం జరుగనున్న ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి, ప్రభుత్వ దేవాలయ ఆగమ సలహా దారులు బ్రహ్మశ్రీ ఎల్. విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, దేవాలయ స్థపతి విరోధుల నరసింహమూర్తి (బాబి) ఆధ్వర్యంలో ఋత్విక్కులు, వేదపండితుల సహాయ సహకారాలతో ప్రతిష్ఠా కార్యక్రమములు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. వైదిక కార్య క్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. బుధవారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

ఆలయంలో అన్నదానం



మైలవరం: మైలవరం తారక రామా నగర్‌లో స్టేడియం వద్ద గల అభయాంజనేయస్వామి ఆలయంలో దాతలు తిమ్మన వెంకట శ్రీనివాసరావు, కోదాటి వెంకటేశ్వరరావు సహకారంతో మంగళవారం అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త జవాజి బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డీఎస్సీకి వయో పరిమితి పెంచాలని వినతి

తిరువూరు: డీఎస్సీ 2025 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు తమకు వయో పరిమితి పెంచాలని 2024లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు డీఎస్సీ పరీక్షకు దరఖాస్తు చేసినప్పుడు తమకు వయో పరిమితి సరిపోయిందని, సుమారు ఏడాది గడిచినందున తమ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరించడం లేదని పలువురు అభ్యర్థులు వాపోయారు. ప్రభుత్వమే డీఎస్సీ నోటిఫికేషన్ జారీలో జాప్యం చేసినందున తదనుగుణంగా కటాఫ్ తేదీలో మార్పులు చేసి తమకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. 2024 డీఎస్సీకి తాము ఆన్‌లైన్ దరఖాస్తు ఫీజు కూడా చెల్లించినందున తమ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖామంత్రి లోకేష్‌కు తిరువూరు ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులు వినతిపత్రాలు పంపారు.

పల్లెల్లో బడిబాట

మైలవరం: పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చంద్రాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదా శ్రీనివాసరావు అన్నారు. చంద్రాల, వెదురుబీడెం, టి.గన్నవరం గ్రామాల్లో మంగళవారం ఆయన ఇంటింటికీ వెళ్లి బడిఈడు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను వివరించారు.

నేడు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం

తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ లోవరాజు తెలిపారు. గత సమావేశంలో చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి రాజీనామా చేసిన అంశంపై చర్చించి ఆమోదించడంతో పాటు కౌన్సిలర్లు ప్రవేశపెట్టే అజెండాలోని అంశాలపై ఈ సమావేశంలో తీర్మానించనున్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ


మైలవరం కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు


మొక్కలు నాటుతున్న అంగన్‌వాడీ సిబ్బంది

మైలవరం: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు అన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవంపై అవగాహనా సదస్సు మంగళవారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి 200 మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని వివరించారు. ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధరిత్రీ దినోత్సవం

తిరువూరు: ప్రపంచ ధరిత్రీ దినోత్సవం గంపలగూడెం మండలం పెనుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భూతాపాన్ని అరికట్టడానికి, పర్యావరణ పరిరక్షణకు ఇంటింటా మొక్కలు నాటాలని సాయిబాబా సేవా కమిటీ నిర్వాహకులు వి. నారాయణరావు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో పలు మొక్కలను నాటారు. అంగన్‌వాడీ సిబ్బంది లింగమ్మ, రామానుజమ్మ, సాయిబాబా సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నూజివీడు: గోదావరి ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని త్రివిధ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. గణితం, తెలుగు, హిందీ, రామాయణంలలో నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పలు ర్యాంకులు సాధించారన్నారు. ఏడో తరగతికి చెందిన బి.పూర్వి, డి.సుమతి, ఎన్.శరణ్య, కె.దివిజ, ఎం.దీక్షిత, ఎం.శివలాస్య ప్రియ, కె.జాహ్నవి, పి.యశిత, కె.జనితలక్ష్మి, ఎం.జ్ఞాన అక్షయ, పి.భువన సాయి, పరంజ్యోతి, కె.కేత్నసాయిశ్రీ, జి.దీక్షిత, ఎస్.ధనుష్, సీహెచ్ నాగవిజయలు అత్యుత్తమ ప్రతిభతో ర్యాంకులు సాధించారని వివరించారు. వీరిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్

విద్యార్థులకు ఐరన్ మాత్రల పంపిణీ



నూజివీడు: స్థానిక ట్రిపుల్ ఐటీలో విద్యార్థినులకు మంగళవారం ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. క్యాంపస్‌లోని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ మాత్రలను హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న విద్యార్థినులకు డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతారని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ బి.లక్ష్మణరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో అంగన్‌వాడీల నిరసన

ఇబ్రహీంపట్నం: మండుతున్న ఎండల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ డిమాండ్ చేసింది. ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో వేసవి సెలవులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. మహేష్ మాట్లాడుతూ గతంలో సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలో ఉన్న వారందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివిధ సెక్టార్ల లీడర్లు బుల్లెమ్మ, నిర్మల, రబ్బానీ, ముంతాజ్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

లారీని ఢీకొని ముగ్గురికి గాయాలు

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం): ఆగి ఉన్న టిప్పర్ లారీని బైక్ ఢీకొని ముగ్గురు యువకులు గాయపడ్డారు. మండలంలోని తుమ్మలపాలెం వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ఈ ఘటన జరిగింది. ఎస్ఐ విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లికి చెందిన షేక్ మున్వర్ బాష తన స్నేహితులు రత్నకిశోర్, చిట్లూరి వెంకటేశ్వరరావుతో కలిసి బైక్‌పై వ్యక్తిగత పనులపై విజయవాడ బయలుదేరారు. తుమ్మలపాలెం వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనుక వైపు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రత్నకిశోర్, షేక్ మున్వర్ బాషకు చేతులు, కాళ్లు, ముఖానికి గాయాలయ్యాయి. వెంకటేశ్వరరావు కుడి కాలు విరిగింది. ఎడమ కాలు, చేతులకు గాయాలయ్యాయి. బాధితులను 108 వాహనంలో జూపూడిలోని ప్రైవేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


గాయపడిన వ్యక్తిని వైద్యశాలకు తరలిస్తున్న స్థానికులు

ముగిసిన పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు

తిరువూరు: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న ప్రారంభమైన పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు మంగళవారం ముగిశాయి. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరిస్తూ పక్షోత్సవాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజు తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పౌష్టికాహార ప్రదర్శన జరిగాయి.


తిరువూరులో బాలింతలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ఇంటర్న్‌షిప్ ధ్రువీకరణ పత్రాలు అందజేత

మైలవరం: విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని కె. కనకదుర్గ అన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ధ్రువీకరణ పత్రాలను మంగళవారం అందజేశారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు ఎం. చెన్నారావు, సీహెచ్ ఆషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ లీలావతి గిరిజన పాఠశాల వార్షికోత్సవం

మైలవరం: క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడుతుందని శ్రీ లీలావతి గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ అన్నారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాల 42వ వార్షికోత్సవం మంగళవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పాఠశాల కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

నూజివీడు: నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లోని దివ్యాంగులకు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత ఉపకరణాలను అందజేశారు. నూజివీడు మండలానికి సంబంధించి 26 మందికి, ముసునూరు మండలానికి చెందిన 13 మందికి, చాట్రాయి మండలానికి చెందిన 10 మంది దివ్యాంగులకు ఉపకరణాలను మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. వినికిడి యంత్రాలు, వీల్‌చైర్స్, ట్రై సైకిళ్లు, చంకకర్రలు అవసరమైన వారికి అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎస్.జమలయ్య, కౌన్సిలర్లు కందుల సత్యనారాయణ, చెరుకూరి దుర్గాప్రసాద్, కొమ్మన విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలపై ప్రచారం



నూజివీడు: మండలంలోని దేవరగుంట జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం జంగంగూడెం, దేవరగుంట, మడిచర్ల తండాల్లో ఇంటింటికీ తిరిగి పిల్లలను ప్రభుత్వ హైస్కూల్‌లో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులతో పాటు డీవైఈఓ ఎం.సేవియా కూడా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి


కృష్ణారెడ్డి (ఫైల్)

తిరువూరు: పొలం పనికి వెళ్లిన వ్యక్తి పాము కాటుకు గురై మృతి చెందాడు. తిరువూరు మండలం జీకొత్తూరుకు చెందిన శీలం కృష్ణారెడ్డి (52) మంగళవారం ఉదయం పొలం పనికి వెళ్లాడు. అక్కడ పాము కాటు వేయగా చుట్టుపక్కల రైతులు ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. సర్పంచి వెంకట్రావమ్మ భర్త అయిన కృష్ణారెడ్డి గతంలో టేకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి అధ్యక్షుడిగా పనిచేశారు. కృష్ణారెడ్డి మృతికి వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి నవీన్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

పురాతన ఆలయం.. పునఃప్రతిష్ఠా మహోత్సవం

నేడు దాసాంజనేయ ఆలయ పునఃప్రతిష్ఠ


ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీ దాసాంజనేయస్వామి వారి విగ్రహం


నూతనంగా నిర్మించిన శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం

మైలవరం: గణపవరం గ్రామంలోని అత్యంత పురాతనమైన దాసాంజనేయస్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం బుధవారం ఉదయం 8.01 గంటలకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈనెల 18 నుంచి ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 18న కుంభాభిషేకంతో బ్రహ్మ శ్రీ ఎల్. పాండురంగశాస్త్రి బ్రహ్మత్వంలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గురువారం జరుగనున్న ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి, ప్రభుత్వ దేవాలయ ఆగమ సలహాదారులు బ్రహ్మశ్రీ ఎల్. విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, దేవాలయ స్థపతి విరోధుల నరసింహమూర్తి (బాబి) ఆధ్వర్యంలో ఋత్వికులు, వేదపండితుల సహాయ సహకారాలతో ప్రతిష్ఠా కార్యక్రమములు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. వైదిక కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పూజా కార్యక్రమాలు అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

ఆలయంలో అన్నదానం



మైలవరం: మైలవరం తారక రామా నగర్‌లో స్టేడియం వద్ద గల అభయాంజనేయస్వామి ఆలయంలో దాతలు తిమ్మన వెంకట శ్రీనివాసరావు, కోదాటి వెంకటేశ్వరరావు సహకారంతో మంగళవారం అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త జవాజి బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.